పేర్నాటి, పర్వతరెడ్డిని గెలిపించండి

• ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు


చిల్లకూరులో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు


చిల్లకూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చిల్లకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా గూడూరు నియోజకవర్గానికి చెందిన వారిని పోటీలో నిలిపారని, వారిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. చిల్లకూరు దర్గా సమీపంలో గురువారం సాయంత్రం కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సీఎం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే క్రమంలోనే గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరినీ కలిసి, ఓట్లు వేయమని అభ్యర్థించాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు దిగజారి తనకు చివరి అవకాశం ఇవ్వండని ప్రజల వద్దకు వెళుతున్నాడంటే ఎంతంటి దీనస్థితికి చేరుకున్నారో అర్థం అవుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గోవర్ధన్, వైస్ ఎంపీపీ చెంగయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు చేవూరు నాగరాజు, జేసీఎస్ కన్వీనర్ మనోజ్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, మధురెడ్డి, సుబ్రహ్మణ్యం, కమ్మవారిపాళెం సర్పంచ్ నారాయణ, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.


కలువాయి: ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యులు అనిల్‌కుమార్ రెడ్డి, పార్టీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి

డీవీ సత్రంలో ఎమ్మెల్యే ప్రచారం

దొరవారిసత్రం: వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. దొరవారిసత్రంలో వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు మద్దతుగా ఆయన గురువారం ప్రచారం చేశారు. కస్తూర్బా గాంధీ బాలకల పాఠశాల, బీసీ గురుకులం, కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలిసి తమ పార్టీ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఆయన వెంట పార్టీ మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

చిల్లకూరులో ప్రచారం

చిల్లకూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని చిల్లకూరులో గురువారం ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, వైస్ ఎంపీపీ పోలుబోయిన చెంగయ్య, సచివాలయ కన్వీనర్ వెదనపర్తి మనోజ్‌రెడ్డి, ముత్యాలమ్మ ఆలయ ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు దువ్వూరు చంద్రశేఖరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఎల్లసిరి జానకిరామ్, నాయకులు ఒబ్బాయి శివకుమార్, అనుదీప్, వెంపులూరు శ్రీనివాసులు, అరుణ్, శేషయ్య పాల్గొన్నారు.

నాయుడుపేట పట్టణంలో..

నాయుడుపేటటౌన్: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం పలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి జువ్వలపాళెం, బిరదవాడ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు కట్టా జ్యోతిరెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ నెలవల సుమతి, ఎంపీపీ ధనలక్ష్మి, రూరల్ జేసీఎస్ కన్వీనర్ ఓట్టురు కిషోర్ యాదవ్ రెడ్డి, రైతు సంక్షేమ విభాగం రాష్ట్ర కార్యదర్శి జలదంకి మదన్‌రెడ్డి వేర్వేరుగా ప్రచారం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో చైర్ పర్సన్ దీపిక, జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున రెడ్డి, ప్రచారం చేశారు.

గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

ఓజిలి: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. ఎంపీపీ అరుణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు, నేతలు ఖాదర్‌బాషా, బాబురెడ్డి, సురేష్‌రెడ్డి, విజయమ్మ, రమణయ్య, రాజారామి రెడ్డి, ప్రవీణ, మధుసూదన్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, సుబ్బరావుయాదవ్, పీ పెద్దచెంగయ్య, పిండుకూరు మధుసూదన్‌రెడ్డి, రామచంద్రరాజు, ఫణేంద్రర్‌రెడ్డి, పెంచలయ్య, శేఖర్, గురుమూర్తి, మహేంద్ర, మురళి పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కోట: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్ల వెంకటనారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. కోట మండలం రాఘవాపురం, చిట్టేడు, కేసవరంలో ప్రచారం చేశారు. నేతలు ఉలవకాయల ప్రసాద్, గురుస్వామి, రఘురామయ్య, సుబ్బయ్య, విగ్రహాల రఘురామయ్య, ప్రభాకర్, వెంకటాద్రి, శ్రీనివాసులు పాల్గొన్నారు.


నాయుడుపేటటౌన్: ప్రచారం చేస్తున్న కిషోర్ యాదవ్, మదన్‌రెడ్డి


నాయుడుపేటటౌన్: ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి

కలువాయిలో..

కలువాయి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డికి మద్దతుగా కలువాయిలో వైఎస్సార్ సీపీ నేతలు గురువారం ప్రచారం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి గ్రామాల్లో ప్రచారం చేశారు. సీ రఘురామిరెడ్డి, మేకపాటి వెంకటనరసారెడ్డి కలువాయిలో ప్రచారం చేశారు.

విజయానికి కృషి చేయాలి

వెంకటగిరి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు తెలిపారు. గురువారం పట్టణంలోని పలుప్రాంతాల్లో ఆయన ప్రచారం చేశారు. నేతలు పఠాన్ తాజుద్దీన్, మునిరాజా, రబ్బాని,మున్నా,బాబావలి,జయచంద్ర పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాపకన్ను దయాకర్‌రెడ్డి, నెల్లూరు రవీంద్రారెడ్డి, కలపాటి మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, మధురెడ్డి, పీఏసీలు సుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి, మునీంద్ర, బుజ్జిరెడ్డి, సత్తు నరసింహులు, గడ్డం వెంకటరమణారెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులను ఆశీర్వదించండి

సైదాపురం: వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీఅభ్యర్థిపర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని మండల జేసీఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్ కోరారు. సైదాపురంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం చేశారు. నేతలు నలమారు రాంగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులురాజు, సాంబయ్య, శివకుమార్, వెంకట్రాజు, కిషోర్, హరి, మురళి పాల్గొన్నారు.


నాయుడుపేట: ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న కట్టా వెంకటరమణారెడ్డి

ఎమ్మెల్సీ అభ్యర్థులను బలపరచండి..

నాయుడుపేట: వైఎస్సార్ సీపీ మద్దతుతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను బలపరచాలని ట్రేడ్‌యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి నాయుడుపేట మండలం మేనకూరు, చిగురుపాడు గ్రామాల్లో ప్రచారం చేశారు. మండల ఉపాధ్యక్షురాలు నెలవల మమత, నాయకులు కుమార్,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


సైదాపురం: ఓట్లు అభ్యర్థిస్తున్న నేతలు


ఓజిలి: అంగన్‌వాడీ కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నేతలు


వెంకటగిరి: ప్రచారం చేస్తున్న ఢిల్లీబాబు


రాపూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

క్లుప్తంగా

వైభవంగా గ్రామోత్సవం


ఊరేగుతున్న జనార్దనస్వామి

చిల్లకూరు: మండలంలోని బల్లవోలులో ఉన్న శ్రీదేవి, భూదేవి, జనార్దనస్వామి ఆలయ జీర్ణోద్ధరణ ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇప్పటివరకు స్వామి ఉత్సవం దళితవాడకు వెళ్లకుండానే వెనుదిరుగుతుండగా ఈ ఏడాది దళితవాడకు తీసుకెళ్లడంతో అక్కడ మహిళలు, స్వామి వారికి ఇంటింటా కొబ్బరి కాయలు కొట్టి భక్తిని చాటుకున్నారు. మారంరెడ్డి రఘురామిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, సన్నా రెడ్డి శ్రీనివాసురెడ్డి, దువ్వూరు చంద్రారెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వెంకటగిరి: నిరుపేద అంత్యక్రియలకు ఎన్వీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని 22వ వార్డు ప్రాంతానికి చెందిన నిరుపేద మేరువ బాలకృష్ణయ్య మృతి చెందాడు. ఆయన అంత్యక్రియల కోసం పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, ఎన్వీఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. నాయకులు కె సాయికుమార్, ఎం లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా జీవించాలి

పెళ్లకూరు: మహిళలు ఆదర్శవంతంగా జీవించాలని నాయుడుపేట సీఐ వైవీ సోమయ్య అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం పెళ్లకూరు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు, సచివాలయ పోలీసులను సన్మానించి అభినందించారు. ఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐలు సుబ్రమణ్యం, మునస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు సన్మానం

దొరవారిసత్రం: దొరవారిసత్రం పోలీస్‌స్టేషన్ వద్ద మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం 13 సచివాలయాలకు చెందిన మహిళా పోలీసులను నాయుడుపేట రూరల్ సీఐ సోమయ్య, ఎస్ఐ తిరుమలరావు సన్మానించారు. అనంతరం మహిళా పోలీసులు విధివిధానాలపై అవగాహన కల్పించారు.

కష్టపడితే గుర్తింపు


హుస్సేనీని అభినందిస్తున్న మగ్దూం తదితరులు

గూడూరు: పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే గుర్తింపు దానంతటదే వస్తుందని వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూం మోహిద్దీన్ పేర్కొన్నారు. మైనార్టీ జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన సయ్యద్ హంజా హుస్సేనీని గురువారం గూడూరు మైనారిటీ నేతలు నెల్లూరులో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మగ్దూం మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి హంజా భాయ్ పార్టీ కోసం అహర్నిశలూ కష్టపడ్డారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోపాటు, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మగ్దూం వెంట పలువురు ముస్లిం నాయకులున్నారు.

ఎన్నికలకు కట్టుదిట్టమైన చర్యలు

పెళ్లకూరు: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు నాయుడుపేట సీఐ వైవీ సోమయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రమైన పెళ్లకూరులోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల విద్యా వనరుల కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు తగిన బందోబస్తుతో పాటు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆయన వెంట ఎంపీడీఓ సురేష్‌బాబు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ కృష్ణారెడి ఉన్నారు.

రికవరీ లక్ష్యాలను పూర్తి చేయాలి

గూడూరు: రుణ రికవరీ లక్ష్యాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ శంకర్‌బాబు ఆదేశించారు. పట్టణంలోని రాజావీధిలోని ఓ ప్రైవేటు హాల్లో సహకార బ్యాంకు మేనేజర్లు, సూపర్‌వైజర్లతో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూరుణాల లక్ష్యాలను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. శ్రీధర్‌రెడ్డి, రామానాయుడు, నారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు


మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్

గూడూరు: స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ తరగతుల్లో డిప్యూటీ కలెక్టర్, ప్రొటోకాల్ డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డి, ఆర్డీఓ కిరణ్‌కుమార్‌లు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై పీఓలు, ఏపీఓలకు పలు విషయాలపై సూచనలిచ్చారు.

రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం


మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

• నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వాకాడు: విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం వచ్చిందని, తద్వారా 6 లక్షల పైచిలుకు ఉద్యోగాలు వచ్చేలా ఎంఓయూలు జరగడం సంతోషకరమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం వాకాడులోని తన నివాసంలో వాకాడు, కోట, చిట్టమూరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమం నిర్వహించారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 3, 4 తేదీల్లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ భవిష్యత్ తరాలకు ఆశాదీపంలా కనిపిస్తుందన్నారు. రాష్ట్రానికి తక్కువ సమయంలో ఊహించని రీతిలో పెట్టుబడులు రావడంలో జగనన్న పట్టుదల, కార్యదీక్ష ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలతోపాటు నిరుద్యోగ యువతీ యువకులను ఆదుకోవడం జగనన్నకే సాధ్యమైందన్నారు. గత టీడీపీ హయాంలో ఇదే విశాఖపట్నంలో వరుసగా మూడేళ్లు ఆర్భాటంగా నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో ఒక్క ఎంఓయూలు కూడా కార్యరూపం దాల్చలేదన్నారు. జగనన్న సారథ్యంలో నెలల వ్యవధిలోనే పారిశ్రామిక వేత్తలను పెద్ద స్థాయిలో ఆకట్టుకుని ఏకంగా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ఎంఓయూలు జరగడం హర్షణీయమన్నారు. ఇది ఇలా ఉంటే త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు తమ తోడ్పాటును అందించాలని కోరారు. గ్రామ స్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అందరు కలసి కట్టుగా ఉండి, ఈ ఎన్నికల్లో చురుగ్గా పనిచేయాలన్నారు. తాను ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి, వారి సమస్యలకు పరిష్కారం చూపుతానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, నాగూర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శేషురెడ్డి, శశిరెడ్డి, శ్రీహరి, ద్వారకానాథ్‌రెడ్డి, రవి రెడ్డి, సుధాకర్‌నాయుడు, మధురెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అరుణ్‌కుమార్

వెంకటగిరి: మహిళలు తమకున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పల్ డాక్టర్ కె అరుణ్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం నిర్వహించా రు. వైస్ ప్రిన్స్‌పల్ డాక్టర్ సుజాత, కళాశాల మ హిళా ఎంపవర్‌మెంట్ కన్వీనర్ డాక్టర్ పీ రేవతిరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు కే మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన


క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

కోట: విద్యానగర్ ఎన్బీకేఆర్ ఐఎస్టీ విద్యార్థులను ఆ విద్యాసంస్థల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభినందించారు. ఇటీవల జరిగిన జేఎన్‌టీయూఏ అంతర కళాశాలల క్రీడాపోటీల్లో ఎన్బీకేఆర్ ఐఎస్టీ విద్యార్థులు సత్తాచాటి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కై సవం చేసుకున్నారు. గురువారం కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాలలో అభినందించారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, పీడీ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు ఫల సరుకుల పంపిణీ


సరుకులు అందజేస్తున్న రోటేరియన్లు

గూడూరు: స్థానిక రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఫల సరుకులు పంపిణీ చేసినట్లు ఆ క్లబ్ అధ్యక్షుడు బండి ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. స్థానిక డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలు ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రొటేరియన్ తాళ్లూరు శ్రీనివాసులు దాతృత్వంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఆయన మాటాడుతూ తమ క్లబ్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సిద్ధారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, వాసు గౌడ్ పాల్గొన్నారు.

వందశాతం లక్ష్యాలు పూర్తి చేయాలి


మాట్లాడుతున్న శంకర్‌బాబు

వెంకటగిరిరూరల్: కో–ఆపరేటివ్ బ్యాంకులో 2022–23 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన రుణాలు, రికవరీ లక్ష్యాలను సకాలంలో వందశాతం పూర్తి చేయాలని సీఈఓ చల్లా శంకర్‌బాబు పేర్కొన్నారు. స్థానిక కో–ఆపరేటివ్ బ్యాంకును గురువారం ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆ ర్థిక సంవత్సరానికి రూ.520 కోట్ల రుణ లక్ష్యం ఉండగా రూ. 415 కోట్లు రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈనెలాఖరులోగా లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ సీఈఓలకు లక్ష్యాలు ఇచ్చి, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. సహకార సంఘాల్లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక, ఎస్టీ అదర్స్ బంగారు రుణాలు సకాలంలో మంజూరు చేయాలని సూచించారు. వెంకటగిరి పరిధిలో ఈనెలాఖరులోపు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని యాతలూరు, నిడిగల్లు సొసైటీల్లో బంగారంపై రుణాలు అభివృద్ధి పరచాలని సూచించారు. పంట రుణాలు రూ. 30 కోట్లు లక్ష్యం కాగా ఈ నెలాఖరులోగా రూ. 50 కోట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్టీ అదర్స్‌పై రూ.200 కోట్లు ఉండగా రూ. 250 కోట్లు చేయాలని, దీర్ఘకాలిక రుణాలు రూ. 40 కోట్లు మంజూరు చేయగా రూ. 60 కోట్లకు పెంచాలని నిర్దేశించినట్లు వెల్లడించారు. నెల్లూరు జిల్లాలోని సహకార బ్యాంకు పరిధిలో 1,550 కోట్ల వ్యాపారం చేస్తూ డిపాజిట్లలో రూ. 550 కోట్ల వరకు వసూలు చేసిందన్నారు. ఈఏడాదికి తమ బ్యాంకు బి క్యాటగిరి బ్యాంకుగా అవతరించనున్నట్లు తెలిపారు. డీజీఎం దయాకర్‌రెడ్డి, ఏజీఎం రమేష్‌బాబు, మేనేజర్ టి రాజ, నిరుపమ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ


పోషకాహారాన్ని అందజేస్తున్న జేవీవీ నేతలు

గూడూరు: ఏరియా ఆస్పత్రికి వైద్యపరీక్షల కోసంవచ్చిన గర్భిణులకు జేవీవీ ఆధ్వర్యంలో బాలకృష్ణంరాజు దాతృత్వంతో గురువారం పౌష్టికాహారం అందజేశారు. జేవీవీ నేతలు మాట్లాడుతూ ఐదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని దాతల సాయంతో నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామన్నారు. డాక్టర్ రామకృష్ణ, తిరుమూరు సురేష్‌రెడ్డి, జేవీవీ నేతలు చెంచునారాయణ, రామ్మోహన్, ప్రభాకర్, శీను, విజయ్, మస్తాన్, విష్ణు పాల్గొన్నారు.